# 2. ఇంతలో ఉంది

నా జీవితంలో అనేక దుర్దినాలు. కాని అవేవీ ఇప్పుడు నాకు జ్ఞాపకంరావు. జ్ఞాపకంవచ్చినా నన్ను బాధించవు. నేను దూరదేశంలో ఉండి జేబులో కానీలేక వస్తుండిన రోజు జ్ఞాపకంవచ్చినా నాకిప్పుడు నవ్వేవస్తుంది కాని మరొకటి జరగదు. కాని నేను ఉద్యోగం సంపాదించిన రోజు—ఉద్యోగం సంపాదించిన రోజుకూడా కాదు, నా మొదటి నెలజీతం వచ్చినరోజు–జ్ఞాపకంవస్తే పశ్చాత్తాపమూ, విచారమూ, భయమూ కలుగుతుంది.

ఆనాడు నేను జీవితంలోకల్లా ప్రియతమమయిన నా భార్య స్నేహాన్ని పోగొట్టుకోవటం మొదలు పెట్టాను. నా కళ్ళ ఎదట, నేను నిస్సహాయుణ్ణి అయి చూస్తుండగా, నాకు పంచ ప్రాణాలుగా ఉంటూవచ్చిన నా సీత నాకు పరమ శత్రువుగా మారిపోయింది. ఇప్పటికికూడా నేనాశ్చర్యపడేది దేనికంటే నావల్ల జరిగిన పొరపాటేమిటో, సీత అట్లా మారకుండా ఉంటానికి నేను ఏంచేసి ఉండవలిసిందో నాకు తెలియలేదు—ఇప్పటికీ అప్పటికీ! ఈ క్షణాన కాలచక్రం ఎనిమిది సంవత్సరాలు వెనక్కు వెళ్ళి తిరిగి ఆ రోజు వచ్చినట్టయితే నేను ఎట్లా ప్రవర్తించాలో తెలుసుకోలేని స్థితిలో ఉన్నాను. నేనైనా మందమతిని కాను. కాని నాకంటె మేధావులు ఇంకా చాలమంది ఉండి ఉంటారు. నాకు విప్పరాని చిక్కుగా ఉన్నది. వారిచేతుల్లో ఇదే విడిపోవచ్చుననే విశ్వాసంతో నా అనుభవం ఈరూపంగా లోకానికి తెలియజేస్తున్నాను.

నాకు ఉద్యోగం దొరికేవరకూ మేమిద్దరమూ—నేనూ నా సీతా—ఎంత అన్యోన్యంగా ఉండేవాళ్ళం! నాకు సీత ఒక పెద్ద ఆనందకరమైన అనుభవం. సీత కాపరానికి వచ్చేనాటికి నాకు స్త్రీ వాంఛ స్పష్టంగా అనుభవంలోకి రాలేదు. కామమనేది ఎట్లా ఉంటుందో తెలుసుకోదగిన వయస్సుకాని, అనుభవంకాని, జ్ఞానంకాని నా కప్పటికింకా లేవు. సీతే మొదటిసారి నాలో కామం అనేదాన్ని రగిల్చింది. దాన్ని మళ్ళీ తనే

శమింపచేస్తూవచ్చింది. నేను సీతవల్ల ఎంత సుఖపడేవాణ్ణో సీతకూడా నావల్ల అంత సుఖపడేదనికూడా నేను నా మనస్సును సర్దిపుచ్చక, సీతవల్ల నేను పొందుతూవచ్చిన సుఖానికంతకూ ఆమెకు ఎంతో కృతజ్ఞుణ్ణి అయి ఉండేవాణ్ణి.

మా అన్యోన్యత అంతటితో ఆగలేదు. సుగంధం ఒకచోట ఉంచితే క్రమంగా ఇల్లంతా ఆవరించినట్టు మా అన్యోన్యత మా దైనిక జీవితాన్నంతా ఆవరించింది. కామం నాకు అనుభవంలో ఉండి ఉండనల్లే నాకింకా అనేక విషయాలు అనుభవం లేదన్నసంగతి సీత క్రమంగా బయటపెట్టింది. నాకు మాతృప్రేమకూడా తెలియదు. నాకు మంచి స్నేహితులెవరూ లేరు. నాకు పరిచారకులెవరూ లేరు. తల్లీ, స్నేహితులూ, పరిచారకులూ ఉంటే ఎట్లా ఉంటుందో నాకు సీత చూపింది. ఇంకొకరిచేత ‘‘అయ్యో, పాపం!’’ అనిపించుకోవటమనేది లేక, ప్రతిదానికీ నాకు నేనే సంపూర్ణంగా బాధ్యుణ్ణి అవుతూ, నాకు నేనే సహాయుణ్ణిగా ఉంటూవచ్చిన నాకు కొత్తలో సీత ప్రతిదానికీ అడ్డం వస్తున్నట్టుండేది. కాని క్రమంగా ఆభావంపోయింది. అనేక విషయాల్లో నేను సీత సానుభూతీ, సలహా కోరటమేకాక, మరికొన్ని పనులు సంపూర్ణంగా సీత బాధ్యతమీద సీతకే వదిలివెయ్యటం నాకు లాభకరమూ సుఖకరమూ అనికూడా నేర్చుకున్నాను.

మధ్య మధ్య నన్నొక్క ఆలోచనే బాధిస్తూ ఉండేది. సీత నాకు ప్రతి క్షణమూ ఏదోరూపంగా—అనేక వందల స్వల్పవిషయాలలో—ఇంత ఆనందం కలగజేస్తున్నది; నేనామెకు తిరిగి ఏమి ఇస్తున్నాను? సీత ఇన్నివిధాల నాసుఖం గుర్తించగలదు; సీతకంటె నేను నాలుగేళ్లు పెద్ద అయిఉండి కూడా—నాకు పందొమ్మిదో ఏడు, సీతకు పదిహేనో ఏడు ప్రవేశించింది—నేను సీత సుఖం ఏమిటో ఏమీ తెలియనిస్థితిలో ఉండటానికి కారణమేమిటి? ఎప్పుడన్నా సీతకు పూలు తెచ్చిపెట్టటమూ, కాఫీహోటలునించి తినుబండారాలు తీసుకురావటమూ తప్ప నేనామెకు చెయ్యగలది ఏమీ కనిపించకపోయింది—సీతను వెర్రిగా, అదివరకు ఎన్నడూ ఎవరినీ ప్రేమించినట్టు, ప్రేమించటం తప్ప!

ఇట్లా కాలం వెళ్లుతూండగా అకస్మాత్తుగా మా నాన్న చనిపోవ టంతో నా దారిద్ర్యం బయటపడ్డది. అప్పటికి నేను బి. ఏ. పూర్తి చేశాను కాని ఇంకా ఉద్యోగంలో ప్రవేశించలేదు. మా యిల్లు తప్ప గతా ఆస్తియావత్తూ అప్పుల వాళ్ల పాలయింది. మా నాన్న తన జీవి న్ని రెండువేలకు భీమా చెయ్యకపోతే ఆయిల్లుకూడా పోవలిసిందే. స్థితిలో నేను అకస్మాత్తుగా నా తిండికీ గుడ్డకూ నా భార్యమీద ధారపడవలిసి వచ్చింది.

నా భార్యకు కూడా తల్లి చిన్నతనంలోనే గతించటంవల్ల నా పెళ్లి న కొద్దికాలానికే సీత సవతితల్లి చనిపోగానే ఆవిడగారి కు ఆస్తి పధ్నాలు గెకరాల యీనాం మాగాణీభూమి సీతకు మించింది. మే మిద్దరమూ అన్యోన్యంగా కాపరంచేస్తూ ఉండటం సహించలేనివాళ్లు, "మగవాడు ఆడదాని అడుగులకు మడుగులొ కాపరం గుంభనగా ఉండకేం జేస్తుంది? పధ్నాలు గెకరాలు వెంట న పెళ్ళాన్ని బాగా చూడక ఏంచేస్తాడు?" అని అనేవాళ్ళు. ఇది విన పడ్డప్పుడు నాకెంతో కష్టంవేసింది. ఈ సంగతి సీతతో అంటే హా వాళ్ళు వెళ్లని పిల్ల నన్ను ఎంతబాగా ఓదార్చిందో నాకే —"ఎంత ఓర్చలేని వాళ్ళుంటారండీ!—నా డబ్బు వచ్చి మీ పడినట్టు! మీరు, పాపం, నా సొత్తు ఒకదమ్మిడీ అయినా తిన్నట్టు! పూసలకు కూడా మీరే నాకు ఖర్చు పెట్టినట్టు" ఈమాటలు— కజ్ఞానం లేని అమాయకురాలు అన్న ఈ నిష్కపట వాక్యాలు— విలో ఈ నాటికీకూడా మోగుతూ ఉంటై!

ంకేం? సీత ఈ మాటలని సంవత్సరమయినా వెళ్ళకపూర్వమే చి నా సీత పోషించటం మొదలు పెట్టింది. మా మామగారికి ట్లు ఎంతమాత్రమూ రుచించలేదు. సీత ఆయన్ను నానా మాటలూ న్నది. సీతకు తల్లి పోయినప్పటి నించీ తండ్రి దగ్గిర చాలా చనువూ స్వాతంత్ర్యమూనూ. తన కెంత యిష్టంలేకపోయినా ఆయన కుమార్తె ఇష్ట రం చెయ్యవలిసినవాడయినాడు.

మాయిద్దరికీ ఇది ఒక నూతన బంధం అయింది. ఇప్పటి సాంఘిక తుల్లో మగవాణ్ణీ ఆడదాన్నీ త్రాసులో తూస్తే మగవాడివైపు గ్గు చాలా జాస్తిగా ఉంటుంది. విద్యా, జ్ఞానమూ, బలమూ, అవ

కౌశలమూ మొదలైనవన్నీ మగవాడివైపే ఉన్నై. సాంఘికాచార ఈ తేడాను తగ్గించటానికి బదులు మరింత చేసినై. కాని ప్రత్యేకి మా దాంపత్యం విషయంలో మొదటినించీ ఈ తేడా బాధాపు లేకుండా వచ్చింది. దానికి మాయిద్దరి అన్యోన్యతా, లోకజ్ఞా లోపించటమూ కూడా సహాయపడినై. అప్పటికి ఇంకా నావైపు మె జాస్తిఅయిఉంటే నాదారిద్ర్యం వచ్చి దాన్ని సరిచేసింది.

సరిచేసిందని ఇప్పుడంటున్నాను. సీతవైపే మొగ్గు జాస్తిఅయిం నేను నా అంతరాత్మలో భావించిఉండాలి.

నేను అమిత గర్విని దురభిమానినీ అని చెప్పలేదింకా. అనేక రాలు ఎవరి ప్రాపకమూ లేకుండా జీవించినవాణ్ణి కావడంవల్ల అ ణాలు నాకబ్బి ఉండవచ్చును. లేక మా అమ్మ పోలిక నాకు వచ్చి వచ్చును. ఆవిడ అమిత అభిమాని అని చెప్పుకునేవారు—చనిపో మనిషిని దురభిమాని అనటం ఇష్టంలేక నేమో!

నాభార్య ఆస్తిమీద జీవించటం నా అభిమానానికి గొడ్డలి కాని అక్కడ నాకు సీతమీద కల ప్రేమ నా గర్వాన్ని అణిచివే అదే సీతకాక మరొకరై ఉండినా, సీతకూ నాకూ అంత స్నేహం పోయినా నేనా ఏర్పాటుకు ప్రాణం పోయినా అంగీకరించి ఉండ సీత తూకం నాతూకంకంటె జాస్తి అయిందన్న ఆలోచన నా అం రాత్మలో ఉండనే ఉంది కనక, ప్రేమ నా గర్వాన్ని జయించగానే— అంటే ఈ ఏర్పాటుకు నేను తల ఒగ్గిన మరుక్షణంనించీ—నేను సీతకు భృత్యుడల్లే ప్రవర్తించసాగాను. అన్ని ఆలోచనల్లోనూ సీతది పైచెయ్యి కానిచ్చాను. సీతను నాకంటె ఉత్కృష్టతరమైన వ్యక్తిని చూసినట్టే చూసేవాణ్ణి. నాజడ్జిమెంటు—నా స్వతంత్రబుద్ధి—వినియోగించటం పూర్తిగా మానేశాను. ఇంటి యాజమాన్యం సీత చేతిలోకి పూర్తిగా వెళ్ళనిచ్చాను. ఆడపనులు చెయ్యటంలో ఎంత నిధి అయినా సీత మగపెత్తనం నెత్తిన వేసుకుని చిన్న చిన్న పొరపాట్లు చెయ్యటం ప్రారంభించింది—అనుభవం లేని నేనే పట్టగలిగినవి. కాని నేను సీత తప్పులు దిద్దేవాణ్ణికాను. నాకళ్ళకవి తప్పులుగా కూడా కనపడేవికావు!

ఇదంతా ఒక విధంగా చూస్తే నేను నావ్యక్తిత్వాన్ని పోగొట్టుకోవటమే. కాని దానికి నాకేమీ అభ్యంతరం లేకపోయింది. నాకు సీత మీదకల ప్రేమ నాస్వాభిమానం నెత్తిన కూర్చోకపోతే నేను నావ్యక్తిత్వాన్ని అంతసులభంగా విసర్జించేవాణ్ణి కానేమో కాని, అభిమానం ఎప్పుడయితే తల ఎత్తలేక పోయిందో అప్పుడు సీతమీది నా ప్రేమా అభిమానమూ ఏకఛత్రాధిపత్యం వహించినై.

నా సహజగర్వం తాత్కాలికంగా ఓడిపోయి నా ఓటమికి అంగీకరించలేదని తోస్తుంది. నా ప్రేమ చాటున పడిపోయి కూడా అది అదృశ్యంగా పనిచేస్తూఉండి ఉండాలి. "దబ్బున ఉద్యోగం సంపాదించు. ఇట్లా భార్యమీద పడి ఎంతకాలం జీవిస్తావు?" అనేది నా గర్వం. అదను కనిపెట్టి, దాని ప్రేరేపణకు నా మనస్సు కలతపడటం ప్రారంభించగానే, నా ప్రేమ నన్ను నానా చివాట్లూ పెట్టేది.

"నీ మగబుద్ధి పోనివ్వలేదు. సీతను నీకంటె ఎక్కువగా చూడవలిసి రావటం నీకు కష్టంగాఉంది. ఆమెకు ఋణపడితే ఆమెకు నువు పయిచెయ్యిగా ఉండలేవనేగా నీ దిగులు! తన సొత్తు నువు తింటున్నావన్న దిగులు సీతకులేదని నువ్వెరగవా? సీత నీ విషయం తండ్రితో పోట్లాడటం నువు కళ్ళారా చూడలేదా?" అనేది నా ప్రేమ. అప్పుడు మళ్ళా మనస్సు కుదట పడేది.

కాని నా గర్వం మళ్లా సమయం చూచి, "ఓరిమూర్ఖుడా! నిన్ను ఒక సంవత్సరం మేపటానికి సీత ఉబలాటపడవచ్చు. పది సంవత్సరాలు కూడా మేపవచ్చు. శాశ్వతంగా నిన్ను భరించటంవల్ల మీ ఇద్దరి ప్రేమకూ ఎంత అపాయం ఉందో ఆలోచించు!" అనేది. వెంటనే కోటు తొడుక్కుని ఎవరినన్నా చూసిరావటానికి బయలుదేరే వాణ్ణి!

నా ఉద్యోగ ప్రయత్నం ప్రత్యేకంగా ఒక కథగా రాయవలసినవిషయం. మొదట మొదట ఉద్యోగం దొరకటం నాకొక కష్టమైనదాన్లో జత కాదనే అహంకారంతో ఉండేవాణ్ణి. చిన్న చిన్న ఉద్యోగాల్లో శాశ్వతంగా ఇరకటం నాకే ఇష్టంలేదు కాని వాటికి నేను పాల్పడితే ఏ వంక పెట్టి నాకివ్వమంటారు? మంచి ఉద్యోగం వచ్చినప్పుడే చేతాంలే, ఇతరుల మాదిరిగా మనం తక్కువ జీతాలకు చిన్న ఉద్యోగాలలో ప్రవేశించవలిసిన అగత్యమేమిటనుకునే కాలం వెళ్ళి

పోయింది. చిన్న ఉద్యోగమో చచ్చు ఉద్యోగమో వెంటనే సంపాదించి తీరాలి. కాని చింత చచ్చినా పులుపు చావక, ఉద్యోగం రాకేం చేస్తుంది లెమ్మని చాలా నిర్లక్ష్యంగా ఉంటూ, నాకా ఉద్యోగాలివ్వ దగిన వాళ్ళతో ఆకాశంనించి దిగివచ్చిన వాడల్లే మాట్లాడేవాణ్ణి.

ఆరు నెలలు ప్రయత్నంచేసినా నాకొక 30 రూపాయల ఉద్యోగం దొరకలేదు. ఉద్యోగం కోసం నేను తనను ఆశ్రయించానన్న కారణం ఆధారం చేసుకుని ఉద్యోగం ఇచ్చేవాళ్ళు నాతో అమిత అమర్యాదగా, వీధి బడిపంతులు తన విద్యార్థులతో మాట్లాడే ధోరణిలో సంభాషించసాగారు. కొంత కాలంవరకూ, "ఛీ! ఇటువంటి వెధవలకింద ఉద్యోగం చేసేదేమిటి? అయినా ఇదేమంత గొప్ప ఉద్యోగమని!" అని నన్ను నేను సముదాయించుకునేవాణ్ణి కాని క్రమేణా నా గర్వం గాయపడ సాగింది. ఉద్యోగాలిచ్చే వాళ్ళంతా నా మీద కచ్చ పట్టారా? లేక నేను ఎంత చచ్చు ఉద్యోగానికి కూడా అర్హుణ్ణి కానా? అందరూ నా మీద పగపట్టారని నన్ను నేనే నమ్మించుకోలేక పోయినాను. ఇక మిగిలిన అనుమానం నా గర్వాన్నీ దానిద్వారా నా మనస్సునూ దహించ సాగింది. ఆ పరిస్థితులలో సీత నన్ను ఎన్నో విధాల అనునయించక పోతే ఏమయి ఉండేవాణ్ణో?...తప్పక బాగుపడి ఉండేవాణ్ణేమో!

కాని సీత గాయపడిన నామనస్సుకు చక్కగా శైత్యోపచారం చేసింది. వాళ్ళంతా వెధవలన్నది. వాళ్లు నా తెలివితేటలు కనుక్కోలే రన్నది. "పోనివ్వండి, వెధవ ఉద్యోగం ఈ కానిఉద్యోగాల కోసం ఎందుకు హైరానపడతారు? మనకు సుఖంగా జరిగిపోవటంలేదా?" అన్నది సీత.

"కాదు, సీతా! నేను, పాపం, నీకేమీ పెట్టకపోగా, నీసొమ్ము తింటూ కూర్చోటమేమిటి? రేపు పిల్లలు పుట్టుకొస్తారు. అప్పుడింత హాయిగా వెళ్లుతుందా?" అన్నాను.

సీత చిన్నబుచ్చుకుని, "మీరట్లా అంటే నాకు కష్టంగా ఉంటుందండీ! నాడబ్బేమిటి? నాకటువంటి భేదాలు లేవు! అంతగా అయితే పిల్లలు పుట్టిన తరవాత ఉద్యోగం కోసం తిరుగుదురుగాని లెండి!" అన్నది.

"కాదు. సీతా! నాకెందుకు ఉద్యోగం దొరకదో చూడాలి. ఆత్మగౌరవం కోసమైనా నేను ఉద్యోగం సంపాదించి తీరాలి," అన్నాను.

సంపాదించి తీరాను కూడానూ!—కాని నా తెలివివల్ల కాదు, చిన్నప్పుడు మాయింట్లో వారాలు చేసుకునితింటూ నలుగురు పెద్దమనుష్యుల సహాయంవల్లా ఇంతకుముందే మంచి ఉద్యోగం సంపాదించిన ఒకడిదయవల్ల. మావూళ్ళో కొత్తగా స్థాపించిన బాంకుకు అతను సెక్రటరీగా ఉంటున్నాడు. అతనంటే అందరికీ అభిమానం—ప్రెసిడెంటుగారికి మరీనూ. అతని శిఫార్సువల్ల నాకు కూడా అందులోనే అరవైఅయిదు రూపాయల ఉద్యోగం లభించింది.

ఆనాడు నాలో కలిగిన మార్పు వర్ణనాతీతం. కొంత కాలంనించీ వాయుప్రచారం ఎరగనివాణ్ణి బయటికి తెచ్చినప్పుడు వాడి ఊపిరితిత్తులకు కలిగే సంతోషం నాకు కలిగింది. అయితే నావిషయంలో ప్రత్యేకత ఏమిటంటే అదివరకల్లా నాకు సరిగా ఊపిరి సలపటం లేదని నేను ఈక్షణానే గుర్తించాను. విరిగిన వెన్నెముక సరిఅయినట్టు కూడా అయింది నాకు. అదివరకల్లా నా వ్యక్తిత్వాన్ని భోషాణంలో పెట్టి తాళంవేసి ఉంచుతూ వచ్చానని కూడా నాకిప్పుడే తెలిసివచ్చింది. ఇకనించీ నేను సీతతో సమానంగా తూగగలనని ధైర్యం వచ్చేసింది. ఇక మాయిద్దరి అన్యోన్యతకూ నా దారిద్ర్యం అడ్డంవస్తుందని భయంలేదు. నేను ఉద్యోగం సంపాదించలేని వాణ్ణి అవుతానేమో అన్నదిగులుకూడా పోయింది. నా జీవితంలో అదొక పర్వదినంగా కనిపించింది.

ఆనాటి ఉత్సాహంలో నేను ఉద్యోగం సంపాదించినందుకు సీత పొంగి పొర్లలేదన్న విషయంకూడా నేను గమనించలేదు. నాఉద్యోగం సీతలో కలిగించిన మార్పు నేను సరిగా గమనించలేదు. ఆమార్పు అర్థం చేసుకోవటం అసలే లేదు. పగలల్లా ఆఫీసులో గడిపివచ్చి సీత ఉత్సాహంగా లేకపోవటానికి నాఉద్యోగమే కారణమని నేనెట్లా ఊహించగలను? నేను ఇంట్లోలేని సమయంలో ఏం జరిగినా జరిగి ఉండవచ్చును. —అల్పవిషయాలు! కొంప కూలి సీతమీద పడ్డదన్నంత అనుమానం నాకు కలగటానికి తగినంతమార్పు మాత్రం సీతలో కలగలేదు.

ఆఖరుకు నాకు జీతంవచ్చిన నాడు పాపం పండి బద్దలయింది! నేను ఆఫీసులో జీతం తీసుకుని, నేరుగా బజారుకు వెళ్ళి రెండు కోట్లకూ

నాలుగు చొక్కాలకూ గుడ్డ తీసుకుని టెయిలరు కిచ్చి, నాకు కొన్ని ధోవతులూ, సీతకు రెండు చీరలూ, రవిక గుడ్డలూ తీసుకుని ఇంటికి వచ్చాను. అవి చూసి సీత మొహం వికసించటం చూసి ఆనందించాలని! నా మొహాన అదివరకే చిరునవ్వు మొలకెత్తి ఉంది. ఏమీ మాట్లాడకుండా, మొహాన ఎటువంటి వికారమూ లేకుండా సీత నా చేతిలోంచి గుడ్డలూ, నమూనాలూ తీసుకుని వాటిని దీర్ఘంగా పరీక్షించసాగింది. నాకు కలిగిన ఆశ్చర్యంలో నా చిరునవ్వు మాయమై ఉంటుంది. గడిచిన నెల రోజులకు గాను నేను సీత మొహాన్ని పరిశీలనగా చూడటం అదే మొదటిసారి.

సీత పరీక్ష ఎంతకూ పూర్తి కాలేదు. ఆ గుడ్డల హృదయాలు పగలదీసి వాటి పాతకం యావత్తూ అర్థం చేసుకోదలుచుకున్నట్టు కనిపించింది సీత. ఆమె నోటివెంట ఇంకా ఏమీ రాకపూర్వమే నాకు అవమానం కలిగినట్టయింది. కనీసం నా ఉత్సాహమైనా విరిగి పోయింది.

"ఎట్లా ఉన్నై గుడ్డలు?" అన్నాను, నాకు కలగటం ప్రారంభించిన నిరుత్సాహం నా గొంతులో కనిపించకుండా ఉండాలని వ్యర్థ ప్రయత్నం చేస్తూ.

"బాగానే ఉన్నై. ఈ కోటుగుడ్డ పరుపులు కుట్టటానికి బాగా పనికి వస్తుందేమో. ఈ చొక్కా గుడ్డలు దిళ్ళు కుట్టటానికీ, ఈ రవిక గుడ్డలు గలీబులకూ! ఈ చీరలో నే ఊదారంగు పోగుంటే ఇంకా బాగుండేది. మీ ధోవతులుకూడా ఒక్క ఉతుక్కే దాళ్ళుపడి పొయ్యేట్టున్నై," అన్నది సీత—పరిహాసంగాకూడా కాదు, నిర్వికారంగా! పిల్లవాడి జ్ఞానాన్ని పరీక్షాధికారి తణిఖీ చేస్తున్నట్టు! తన మాటలవల్ల నాకు కలిగే బాధ తన్ను ఏమాత్రమూ బాధించనట్టు!

నేను లోలోపల మండ సాగాను.

"అయితే ఈ గుడ్డల్లో నువు ఒకటైనా పాసు చెయ్యలేదన్నమాట!" అన్నాను వణుకుతున్న గొంతుతో, నా ఉద్రేకాన్ని అణిచి పెట్టాలని ప్రయత్నమైనా చెయ్యకుండా.

"పోనివ్వండి. ఇప్పుడేం చేస్తారు?......పోనీ నాతో ముందుగా మాటమాత్రం చెబితే ఏం?"

"ఇప్పుడు మించిపోయిందేమీ లేదు. ఆ చీరలు తిరిగి పుచ్చుకుంటాడు," అన్నాను.

"అయితే ఇవి ఇచ్చి మంచివి ఉంటే తీసుకురండి!"

నేనా చీరలు తీసుకు వెళ్ళి షాపులో ఇచ్చి వట్టి చేతులతో ఇంటికి తిరిగివచ్చాను. సీత నేనేమీ తీసుకు రాలేదని గమనించింది, కాని వెంటనే నన్నేమీ అడగలేదు. ఆవిషయం నేను గమనించాను.

ఎప్పుడో నేను భోజనం చేస్తుండగా సీత "మీరేమీ తిరిగి తీసుకు రాలేదల్లే ఉందే?" అన్నది. సీత దేన్నిగురించి మాట్లాడుతున్నదో నా కర్థం కానట్టు నటించాను కాస్సేపు. ఆఖరుకు "నీకు నచ్చే చీరలు బజార్లోలేవు. ఉన్నా నేను గుర్తించలేక పోయినాను," అన్నాను. ఆ మాటమీద సీత ఏమీ వ్యాఖ్యానం చెయ్యలేదు.

ఆ రాత్రి నాకు నిద్రపట్టలేదు. నామనస్సు చాలా కలతపడ్డది. నా బుద్ధి సన్నిపాతరోగి మనసల్లే ఒక్కసారే పరిపరి విధాల వెళ్ళింది. దాని కొక దోవా డొంకా లేదు. కాని నేనారోజు తేల్చుకున్న దిదీ:

సీత సొమ్ము కొంతకాలం తినటం చాలా బుద్ధితక్కువ పనిగా పరిణమించింది. ఆ రోజుల్లో నేను తప్పని సరిగా కొంత వినయ విధేయతలూ కృతజ్ఞతా సీతకు చూపి ఉండాలి, నా వ్యక్తిత్వమూ నా అభిరుచులూ సీత వ్యక్తిత్వానికీ అభిరుచులకూ దాస్యంచేసి ఉండాలి. తిరిగి ఆవ్యక్తిత్వాన్నీ అభిరుచులనూ నేను వ్యక్తిపరచ దగిన పరిస్థితులు కలగటం సీతకు రుచించలేదు. నా వ్యక్తిత్వంమీదా అభిరుచులమీదా అధికారం చలాయించటానికీ వాటిని శాసించటానికీ అలవాటుపడిన సీత "మాట మాత్రం నాతో ముందుగా చెబితే ఏం?" అనక ఏంజేస్తుంది? సీత నాకు చూపిస్తూ వచ్చిన ప్రేమకూడా ఇప్పుడు సంశయాస్పదంగానే కనిపించింది. అది మనం విశ్వాసంగా ఉండే మన కుక్కమీద చూపే ప్రేమ. సీత నాకు చూపిన సానుభూతికూడా అటువంటిదే. నాకు ఉద్యోగం దొరికిన మర్నాడు నేను తనకు బానిసగా ఉండటం మానేస్తానని సీతకు తెలుసు. అందుకనే ఉద్యోగం రానందుకు నన్ను దిగులుపడనిచ్చేది కాదు సీత. నేను ఉద్యోగ ప్రయత్నం చెయ్యకుండా ఉండాలని సీత ఎంత ప్రయత్నం చేస్తూవచ్చిందో నాకిప్పుడు తెలిసింది. "కాని ఉద్యో

గాలకోసం ఎందుకు తిరుగుతారు తేస్తురూ, కాళ్లు పడిపోయేట్లు!'' అని ఎన్నిసార్లో అంది సీత... నెలకు ఏ పాతిక రూపాయలో వ్యయం చేసి—నా సొంతఖర్చు అంతకంటె ఉండదు—సీత నా ఆత్మను కోనాలకి చూసిందన్న మాట!

ఈ విధంగా ఆలోచించుకు పోతే సీతకూ నాకూ ఉంటూ వచ్చిన అన్యోన్యత యావత్తూ నా బానిసత్వంగానూ సీత నిరంకుశత్వంగానూ, సీత నామీద చూపిన ప్రేమ యావత్తూ కుట్రగానూ, నేను సీతమీద చూపిన ప్రేమ గుడ్డితనంగానూ కనపడసాగింది. నారక్తం ఉడికి పోయింది. నా అభిమానానికి అంత దెబ్బ ఎన్నడూ తగలలేదు!

ఆ నాటినించీ నాకూ సీతకూ మధ్య ఒక అగాధం ఏర్పడి అభివృద్ధి కాసాగింది. మనిషికీ మనిషికీ ఉండే తేడాలు వారి అన్యోన్యతను బాధించకుండా చెయ్యగలిగినది సానుభూతి. సీతయందు నాకు, నాయందు సీతకూ సానుభూతి ఎప్పుడైతే అంతరించిందో, ఆక్షణంనించీ మేమిద్దరమూ ఒకర్నొకరం ప్రతిఘటించసాగాం. నా అభిప్రాయాలను సీత తృణీకరించితే నాకు సీతమీద నైతికంగా ఉన్న హక్కునంతా వినియోగపరిచి నేను సీతను శాసించసాగాను. చివరకు కూరగాయల దగ్గర నించి నా యిష్టమే చెల్లించుకుంటూ రాసాగాను. ఒక్క నా యిష్టం చెల్లటమే కాదు, సీత యిష్టం చెల్లకుండా కూడా చూడసాగాను. నన్ను ప్రతిఘటించటానికి ఆవగింజంత అవకాశం ఉంటే జారవిడవటం లేదు సీత. నా కెన్ని విధాలా అసంతృప్తి కలిగించటానికి వీలుందో అన్ని విధాలా అసంతృప్తి కలిగిస్తున్నది.

సీత తను ఓడిపోయిన సంగతి ఎందుకు గుర్తించకూడదూ? తన పెత్తనం అయిపోయిందనీ నా పెత్తనం ప్రారంభమయిందనీ ఆ మనిషి యెందుకు తెలుసుకోరాదూ? ఇంకా నన్ను వశపరుచుకుందామని ఆశ ఉంది కాబోలు సీతకు?—ఈవిధంగా అనుకుని నేను మరింత కాఠిన్యం అవలంబించటం మొదలుపెట్టాను. నా ప్రయత్నం సీతకు ఏవిధంగానూ ఊపిరి సలపకుండా చెయ్యాలని. కాని నాప్రయత్నం ఏదో విషయంలో నిష్ఫలం అవుతూనే వస్తున్నది. అందువల్ల నా క్రౌర్యం అంతులేకుండా విజృంభించ సాగింది.

నేనప్పటికి చాలా అజ్ఞానిని — నేను తెలుసుకోలేక పోయినప్పటికీ, అందుకనే సీతను సాంతంగా జయించటం సంభవమనుకున్నాను. సంసారం ఒక వ్యక్తియొక్క సంపూర్ణ శాసనంకింద సాగటం అసంభవం. అది రెండు కత్తుల ఒర—కాదని నేను భ్రమపడ్డాను. ఆడదాని వంతురాజ్యంలో మగవాడు అడుగుపెట్టి ఆడదాన్ని జయించటం అసంభవం. మగవాడి రాజ్యంలో మగవాణ్ణి ఆడది జయించటం కూడా అసంభవమే. ఎవరి పరిపాలనలో వారికి నేర్పు ఎంత అవసరమో స్వేచ్ఛ కూడా అంత అవసరం. సంసారానికి సంబంధించిన సమస్యలన్నీ ఈ రెంటిలోనూ ఏదో ఒకటి—లేక రెండూ—లోపించిన చోటనే బయలుదేరుతున్నై.

నా మటుకు నేను నా కిష్టమైన సీతకు ఇష్టంకాని కూరలుగామాసి ప్రతిరోజూ తీసుకురాగలను. కాని సీత తొమ్మిదిన్నరకో పదింటికో నాకు భోజనంచేసి పెట్టేటట్టు చెయ్యటం ఎట్లా? ఒకరు ఒక పని చెయ్యకుండా చెయ్యవచ్చునుకాని, చెయ్యటం ఇష్టం లేనప్పుడు చేయించటం ఎట్లా?

నా గర్వమూ దురహంకారమూ నా మెదడును ముట్టడించి ఉండటంవల్ల నాకామాత్రం తట్టలేదు. సీతను తిట్టటం మొదలుపెట్టాను. ఒకసారి నోటికి స్వేచ్ఛఇచ్చిన తరవాత అది చాలా దూరం వెళ్ళగలదు— నా నోరు వెళ్ళింది. నాకంటె నాగరికత కల మనిషి కావటంచేతనో, నా అంత గర్వి అయినప్పటికీ నా అంత దురహంకారి కాకపోవటంచేతనో, సీత నేను వెళ్ళినంత దూరం వెళ్ళకపోయినా కొంతవరకు నోటికి స్వేచ్ఛ ఇచ్చింది. నేను సీతను కొట్టటంకూడా అలవాటు చేశాను.

మేము ఎంతదూరం వెళ్ళవలసి ఉంటో, పాపతనం ఎక్కడ అంతమై పోతుందో నేను ఊహించలేక పోయినాను. నిన్న నోటివెంట అనటానికి వెరిచిన మాటలు ఇవాళ ధైర్యంగా అనేస్తున్నాము. నిన్న చెయ్యటానికి వెరిచిన పనులు ఇవాళ చేసేస్తున్నాము. సీత నేను కొంత కాలం తన డబ్బు తిన్నసంగతి తరుచు ఎత్తుతూ ఉండేది. తనడబ్బు! ''నాకటువంటి భేదాలు లేవు?'' అన్న సీత నోటివెంట ఆమాట!

మేమిట్లా ఎందుకు తలపడ్డామో కూడా మరిచిపోయినాం. ఒకరి నొకరం హింసించుకోవటంవల్ల మాకేమైనా తృప్తికలుగుతున్నదా

అని కూడా మేం ఆలోచించుకోలేదు. అంత ఆలోచించడానికి మాకు వ్యవధానంలేదు, ఓపికాలేదు.

మధ్య మధ్య నేను సీతకు ఉపన్యాసాలిచ్చే వాణ్ణి: "నాకు ఆడ వాళ్ళను తిట్టటమో కొట్టటమో అంటే ఎంత అసహ్యమో ఆ పర మాత్ముడికి తెలుసు. నా చేత ఈ పాడు పనులుకూడా చేయిస్తున్నావు నువ్వు!..." అట్లాఅంటే నా అంతరాత్మ తృప్తిపడేది— నేను నిజంగా ఏ పాపమూ ఎరగను, తప్పంతా సీతదేనని. నా మాదిరిగా పాశ్చాత్య సారస్వతం చదవని సీతకు ఇటువంటి ఉపన్యాసాలు చేసే శక్తిలేదు.

అప్పుడప్పుడూ నాకు కాస్త జ్ఞానోదయం కలిగి నిజమైన పశ్చాత్తాపం కలిగేది.—నాకు ఒక్కడి తరఫునా అనకు నేరు; కాదు, మా ఇద్దరి తరఫునా. మేం ఒకప్పుడు—ఎంతో కాలం కిందటకూడా కాదు మళ్ళీ! —ఎంత ఆనందం అనుభవించాం! ఇప్పుడైనా ఈ విధమైన వైరం పెంచుకుని ఎంత సుఖం చేజేతులా పోగొట్టుకుంటున్నాం! ఇంకా అంతా మించిపోలేదేమో! సీత నాకులొంగకపోతే నేనే సీతకు లొంగి పోయి బతికి ఉండే నాలుగురోజులూ ఇంత సుఖమైనా అనుభవించ రాదూ? ఎందుకొచ్చిన అహంకారం? దీనివల్ల సాధించ దగినది చీమ తలకాయంత కూడా లేనప్పుడు!

సీతతో నాలుగైదు సార్లు సంధిచేసుకుని చూశాను. కాని నా వేదాంతం పని చెయ్యలేదు. సీతకుకూడా అటువంటి వేదాంతం లేక పోవటంవల్ల నేను రాజీగా ఉద్దేశించినది నా అపజయంగా పరిణమిం చింది. అందువల్ల నేను పొందగలిగిన కాస్త సుఖమూ కృత్రిమసౌఖ్యం మాదిరిగా ఉండటమే కాక మర్నాటినించీ సీతకు నన్ను చూస్తే అలుసు జాస్తికాసాగింది. ఇట్లా నాలుగైదు సార్లు జరిగిన తరవాత ఇక రాజీ ప్రయత్నం చెయ్యనని ప్రమాణం చేసుకున్నాను.

ఆపట్టున పూర్తిగా నెలా పదిహేనురోజులు నేను సీతతో ఎటువంటి సంబంధమూ లేకుండా ఉన్నాను. ఆరోజుల్లో నామనసు బురదగుంట మాదిరిగా అయిపోయింది. రాత్రివేళ ఒంటరిగా పడుకుని అనేక పిచ్చి ఊహలు ఊహించే వాణ్ణి—సీతను వదిలేసి ఇంకో పెళ్ళి చేసుకుందామనీ, ఎవతెనైనా ఉంచుకుందామనీ, విచ్చలవిడిగా తిరిగి సమస్తమైన వ్యాధుల్లూ అంటించుకుని ఆ తరవాత సీతనుకూడా బాధ పడేట్టు చేతా

మనీ, ఏమిటేమిటో! అట్లా ఆలోచిస్తూ ఆలస్యంగా నిద్రపోయి జాము పొద్దెక్కి లేచి, చప్పున కాలకృత్యాలు తీర్చుకుని ఆఫీసుకు వెళ్ళేవాణ్ణి.

నీటిని కాచటం మొదలుపెడితే కొంత వేడెక్కినమీదట అది ఆవిరిగా మారిపోయినట్లు మా సంసారం ఈ పరిస్థితులలో ఎప్పటికైనా విచ్ఛిన్నం అయితీరవలిసి ఉంది. కాని ఆపని అంతత్వరగా జరుగుతుందని భావించడంలేదు. తను చేస్తున్నపాపానికి అంతత్వరలో ఫలితం వస్తుందని ఏ పాపికూడా అనుకోలేడు—అది ఎంత ఆలస్యంగా వచ్చినా సరే.

1380

ఆనాడు నేను చాలా చిరాకుతో ఇంటికి వచ్చాను. వస్తూనే ఏదో వంకపెట్టి సీతను నానాతిట్లూ తిట్టాను. భోజనం సరిగా చెయ్యకుండా వెళ్ళి నాపక్కమీద పడుకున్నాను. అలిసిపోయిఉన్న నా శరీరానికి వెంటనే నిద్రపట్టింది. నాకు మళ్ళీ నిద్ర మెలకువ వచ్చేటప్పటికి ఒంటిగంటన్నర అయింది. నా శరీరానికి బడలిక తీరింది. మనస్సుకూడా ఎంతో నిర్మలంగా ఉంది. నామనస్సు అంత నిర్మలంగా ఉండి ఎన్నో యుగాలయినట్టుంది. నాకా క్షణాన సీత మీద వాంఛకలిగింది. నేను లేచి సీత మంచంపక్కన నిలబడి నిద్రపోతున్న సీత వంక చూశాను. ఆమె మొహం ప్రశాంతంగా ఉంది. ఈమొహం నన్ను చూడగానే మిటమిటలాడే మొహంకాదు. ఈసీత మొదట నేను ప్రేమించిన సీత. మాకిద్దరికీ చెడిపోక పూర్వం ఒక రాత్రివేళ ఇట్లాగే నిద్రాభంగం కలిగితే నేను సీతమొహం పరీక్షచేస్తూ మేలుకుని ఉండేవాణ్ణి. నేనటువంటిసమయాల్లో తన చెక్కిళ్లునిమిరినా, జుట్టు సర్దినా, ముద్దుపెట్టుకున్నా సీత ఎంత నిద్రలో ఉండికూడా నాస్పర్శ గుర్తించినదానల్లే సూక్ష్మంగా చిరునవ్వునవ్వి తనచెయ్యి నామీద వేసేది. ఆ సీత నాకిప్పుడు జ్ఞాపకంవచ్చింది. నేను ఆ ఆలోచన భరించలేకపోయినాను. సీత కళ్ళుతెరిచి నన్నుచూసి నవ్వకూడదూ? ఈ నాలుగైదుమాసాలలో మేమిద్దరమూ అన్నమాటలూ చేసినపనులూ ఏ భగవంతుడైనా తుడిచివెయ్యరాదూ ?

నేను సందేహిస్తూ—సగం అయిష్టంగానే—సీత భుజంమీద చెయ్యి వేశాను. ఆమె చప్పున కళ్ళుతెరిచి చూసింది. వెంటనే ఆమొహంలో నాకు రోజూ అనుభవంఉన్న పరివర్తన వచ్చేసింది. సీత నన్నుచూసి

నవ్వుతుందని ఆశ ఉండటానికి నాకేమీ ఆధారం లేకపోయినప్పటికీ హతాశుణ్ణి అయినాను. ఆ చిట్లించిన మొహం చిట్లించినట్లే ఉంది. సీత మళ్ళీ కళ్ళుమూసుకుని నా చేతిని విదిలించి పక్కకి తిరిగి పడుకుని మళ్ళీ వెంటనే గాఢనిద్రలో పడ్డదానల్లే శ్వాస పీల్చటం మొదలు పెట్టింది. ఆమె నిద్రపోవటంలేదని ఆ మొహం చిట్లింపే చెబుతున్నది.

అంతటితో నా సుఖస్వప్నం భగ్నమయింది. కలకదేరిన నామనస్సు మళ్ళా కెలికినట్టయింది. నాకు పట్టరానికోపంవచ్చి సీతను రెక్క పట్టుకుని ఒక్కఊపు నలాగి కూర్చోపెట్టాను. సీత ఒక ముక్కు మూక్కి నా చేతిని బలవంతాన వదిలించుకోవాలని ప్రయత్నించింది. నేను వదల లేదు. సీత నావంక "ఏమిటి ఈదౌర్జన్యం? నేనెవరో ఎరుగుదువా?" అన్నట్టు చూసింది. నేనా చూపు భరించలేకపోయినాను. రెండో చెయ్యి చాచి సీత చెంపమీద నాశక్తికొద్దీ కొట్టాను. ఆదెబ్బతో నా ఆగ్రహం రెట్టింపయింది.

"ఏమిటా వెధవచూపు? నన్నేంచెయ్యగలవని? ఆ చూపేమిటంటాను!" అని సీత దవడలు రెండూ పొంగిపోయ్యేటట్టు కొట్టాను. ఎన్ని దెబ్బలు కొట్టానో నాకే తెలియదు. సీత నాకు చేసినదానికీ చేసిందని నేననుకున్నదానికీ—అన్నిటికీ నాకసి తీర్చుకోవా లనిపించింది. నాకసి తీరకపూర్వమే నా చేతులు నెప్పెత్తినై!...—

మర్నాడే సీత తన సామాను యావత్తూ తీసుకుని పుట్టింటికి వెళ్ళిపోయింది.

ఆరు సంవత్సరాలు గడిచినై.

ఆ కాలంలో నేను సీతను స్మరించని రోజు లేదు——నా దగ్గరనించి వెళ్ళిపోయిన సీతను కాదు, నా దగ్గిరికివచ్చిన మొదటి సీతను. ఆ మొదటి సీతను ప్రేమించటంమానలేదు నేను. ఆ సీతనూ ఆమెవల్ల నేను పొందిన సౌఖ్యాన్నీ నేను మరవకలిగితే మనిషినేకాను. ఈ రెండో సీత నాకు అర్థం కాలేదు. ఈమెను నేనెన్నడూ కోరలేదు, కోరను. నేను పడ్డ మనోవ్యథ కాని పశ్చాత్తాపం కాని ఆమె మొదటి సీతకోసమే. ఆ సీత ఏమైపోయింది?

నా అసలు సీత జ్ఞాపకంవచ్చినప్పుడల్లా నాకు మా బావమరిది ప్రసాదు జ్ఞాపకం వచ్చేవాడు. ఆ సీతతోపాటు నేను ప్రసాదునుకూడా

పోగొట్టుకున్నాను. వాడు అక్కకంటె రెండేళ్లు చిన్న. వాణ్ణి కని మా అత్తగారు మరణించింది. వాడికీ వాడితండ్రికీ (మామాముగారికి) ఒక్కక్షణం పడేదికాదు. ఆ పనివెధవతో ఆయన ఎప్పుడూ కీచులాడే వాడు. వాణ్ణి కవ్వించి వాడిచేత ఏదో అనిపించి "ఇదుగో ఆ మాట అన్నావు!" అని గోలెత్తేవాడు. సీత అన్నట్లు వాళ్ళిద్దరిదీ సవతిపోరు.

సీతకు తమ్ముడంటే అమితప్రేమ. తండ్రి తను చెప్పినట్లు వినేవాడు కనక తండ్రికీ తమ్ముడికీ తను మధ్యనుంటూ, ఆయనవల్ల వాడికి జరగని దంతా తనద్వారా జరిగేటట్లు చేసేది. సీత సహాయమే లేకపోతే వాడు తండ్రితో వేగలేక ఎన్నడో ఆత్మహత్యో ఎక్కడికైనా లేచిపోవటమో ప్రయత్నించి ఉండును.

నేను ఆఖరుసారి వాణ్ణి చూసినప్పుడు వాడికి పదమూడేళ్లుంటవేమో! వాడి లేతమొహమూ, కళ్లమీదికిపడే ఉంగరాల జుట్టూ, విశాలమైన కళ్ళూ జ్ఞాపకంవచ్చేవి నాకు, వాడు జ్ఞాపకంవచ్చినప్పుడల్లా. అయితే వాడు మాత్రం ఈ ఆరు సంవత్సరాల కాలంలో చాలా మారిఉండాలి. వాడి కీలోపల పెళ్లీ, పెళ్ళాం కాపరానికి రావటమూ కూడా జరిగినవని విన్నాను. వాణ్ణి పోగొట్టుకున్నందుకు కూడా నేను చాలా పశ్చాత్తాప పడేవాణ్ణి.

ఒకనాడుదయం నేను నాగదిలో కూర్చుని పత్రిక చూస్తూఉండగా మా యింటిముందు బండి ఒకటి వచ్చి ఆగిన చప్పుడు వినిపించింది. నాకెందుకో వెంటనే సీత తిరిగి వచ్చిందేమో ననిపించింది. నేను అను మానిస్తూ కుర్చీలోనించి లేస్తుండగా ప్రసాదు నా గదితలుపు తెరిచి నావంక భయంతో చూసినట్లు చూస్తూ గుమ్మంలో నిలబడ్డాడు. వాడి వెనక చీర కనిపించి మాయమైంది. నాగుండె గబగబా కొట్టుకోవటం ప్రారంభించింది. సీత వచ్చిందనుకున్నాను.

"ఏంరా, ప్రసాదూ?......రా, లోపలికిరా! నీ వెనక ఎవరూ?" అన్నాను.

"నా—నా భార్య!" అన్నాడు ప్రసాదు కొంచెం సిగ్గుపడుతూ.

"రండి లోపలికి!...ఎంతకాల మయిందిరా నిన్ను చూసి!" అన్నాను. వచ్చిన మనిషి సీత కానందుకు నాకు చాలా ఆశాభంగం అయింది. నా

మొదటి సీత నాకు ఎప్పటికైనా మళ్ళీ దక్కుతుందనే ఆశ నన్ను పట్టుకుని ఉండి ఉండాలి.

ప్రసాదు అనుమానిస్తూ లోపలికి వచ్చి నా ప్రోద్బలంమీద ఒక కుర్చీలో బలవంతాన కూర్చున్నాడు. వాడి భార్య రెండడుగులు లోపలికి వచ్చి దూరాన నిలబడ్డది భర్తవంక నే చూస్తూ.

"భయంలేదు, రా అమ్మా!" అన్నాను. ఆ పిల్లను చూడగానే నాకు ఎంతో ముచ్చట వేసించి. ఆ పిల్ల పేరు భారతి అని తరవాత ప్రసాదు చెప్పాడు. భారతి చాలా చిన్నపిల్ల. ఆమె వయస్సు ఇంకా కొంచెం ఉండవచ్చునేమో కాని చూడటానికి పదమూడేళ్ళయినా ఉండవేమో ననిపించింది. నేను లోపలికి రమ్మనగానే తన భర్తదగ్గిరికి వచ్చి వాడి కుర్చీని అనుకుని నావంక అమాయికంగా చూస్తూ నిలబడ్డది. వాళ్ళిద్దరికీ ఒకరికొకరు సమస్తంగా ఉన్నారని గ్రహించగలిగాను. వాళ్ళను చూడగానే నా సీతకూడా ఒకప్పుడు నేనే లోకంగా ఉండేదని జ్ఞాపకం వచ్చింది.

నాకు సీతను గురించి ప్రసాదును అడగాలని ఉంది; ఈ ఆరుసంవత్సరాల అనంతరం వీడు భార్యా సహితంగా నా దగ్గిరికి ఏం పనిమీద వచ్చాడో తెలుసుకోవాలనీ ఉంది. అంతా వాడే చెబుతాడని చూస్తూ కూర్చున్నాను.

"బావా, ఇంతకాలం అయిన తరవాత నేను నీ పంచన తలదాచుకోటానికి వస్తే నీకు సహజంగా ఇష్టం కాకపోవచ్చును. నా కిప్పుడు దిక్కులేదు—నువ్వు తప్ప! కనీసం నాకొక పాతిక రూపాయల నౌకరి అయినా దొరికేవరకూ ఎవరిచాటున అయినా ఉండాలి. నా విషయం కూడా నాకు దిగులులేదు కాని నావంటి దౌర్భాగ్యుణ్ణి చేసుకుని, పాపం, ఈ భారతి—" అని ప్రసాదు ఆగాడు. భారతి అప్రయత్నంగా వాడి భుజంమీద చెయ్యి వెయ్యటం నేను గమనించాను.

"మేం నీచాటున ఉండటం నీ కిష్టంలేకపోతే చెప్పు, బావా!" అన్నాడు ప్రసాదు, భారతి స్పర్శతో కొత్తశక్తి పొందినవాడల్లే.

"అటువంటిది నువు కల్లోకూడా అనుకోకు. మీ యిష్టం వచ్చినంత కాలం ఇక్కడ ఉండండి. ఈ యిల్లుమీది. నాకూ పెద్దతనం వస్తున్న

కొద్ది పిల్లలమీద భ్రాంతి పోతున్నది. మీరే ఆ కొరత తీరుద్దురుగాని!'' అన్నాను... నిజానికి నా కప్పటికి ఇరవై ఎనిమిది ఏళ్లే కాని భారతి వంక చూస్తుంటే నాతల నెరిసి చాలా ఏళ్ళయిందనిపించింది. అటువంటి కుమార్తె నాకు ఉండి ఉంటే ఎంతబాగుండుననికూడ అనిపించింది.

''మా సీత ఎంత మారిపోయిందో నేను ఊహించలేక నీదే తప్పని కూడా చాలా కాలం నమ్మాను, బావా! నాదాకా వస్తే కాని నాకు తెలిసిరాలేదు,'' అన్నాడు ప్రసాదు.

''అదే నేను అడుగుదామనుకున్నాను. ఏమయిందీ? నువ్విట్లా దిక్కు లేనివాడివి కావటానికి కారణ మేమిటీ?'' అన్నాను. ప్రసాదు జరిగిందంతా చెప్పాడు.

మా మామగారికి నా భార్య మొదటి సంతానం కాదు. అంతకు పూర్వం ముగ్గురు పిల్లలు—ఇద్ద రాడపిల్లలూ ఒక మగపిల్లవాడూ—పుట్టి పెరిగి పెద్దవాళ్ళయి పోయినారు. ఇద్దరాడపిల్లలకు పెళ్ళిళ్ళు కూడా చేశాడాయన. మగపిల్లవాడు మాత్రం అయిదేళ్ళు పెరిగి పోయినాడు. (వాణ్ణి చూస్తే కూడా ఆయనకు పడేదికాదట. వాడికి రోగం వస్తే మందిప్పించక చంపాడు మా మామగారు!) మే మెవ్వరమూ కనుక్కోలేదు కాని ఆయన ప్రీతియమైన ఆస్తి నా కిచ్చిన కట్నంతోనే సున్నాచుట్టింది. కాని ఆయన ఉద్యోగం అప్పటి కింకా అయిపోలేదు. సీత నా దగ్గరనించి వెళ్ళిపోయిన రోజుల్లో ఆయన రిటైరు కాబోతున్నాడు.

తరవాత ఆయన రిటైరయినాడు. ప్రావిడెంటు ఫండూ కొంత ఇన్స్యూరెన్సు డబ్బూ వస్తే అది సీత పొలంమీద వచ్చే అయివేజుకు జత చేసి ఒక యిల్లు కట్టించి నాలుగెకరాలు పొలంకొని అంతా సీతపేర పెట్టేశాడుట. భారతి కాపరానికి వచ్చేవరకూ ప్రసాదుకు ఈఏర్పాటు వల్ల ఏమీ ఇబ్బంది కలగలేదు. కాని భారతి వచ్చిన క్షణంనించీ ప్రసాదుకూ సీతకూ చెడింది. ప్రసాదు భారతిని ఎంత ప్రాణపదంగా చూడటం నేర్చుకున్నాడో సీత ఆ పిల్లను అంత అసహ్యంగా చూడసాగింది. భార

తిని సీత కోరంటికం పెడుతుంటే ప్రసాదు చూసి సహించలేక పోయినాడు. ఎన్నడూ అభిప్రాయ భేదం ఎరగని వాళ్ళిద్దరూ రోజూ పోట్లాడుకోసాగారు. మాటమీద మాటవచ్చి సీతా ప్రసాదూ నువ్వెంత అంటే నువ్వెంత అనుకున్నారు. సీత ఆఖరుకు "నా సొమ్ము తింటున్నందుకూ, నా ఇంటో ఉన్నందుకూ నీకు కృతజ్ఞత అయినా లేదు!" అన్నది. ప్రసాదు మరుక్షణమే భార్యను బండిఎక్కించి నాదగ్గిరికి ప్రయాణమైనాడు.

"వెనకటి సీత కాదు. బావా!" అన్నాడు ప్రసాదు. "సీత ఏమన్నా నేను లెక్కచేసి ఉండను. నా కది అంటే ఇప్పటికీ యిష్టమే. కాని నిజంగానే దాని ఉప్పుతింటూ దానితో అభిప్రాయభేదం వచ్చినప్పుడు సర్దుకుపోవటం చచ్చినట్టు పడిఉండటం అవుతుంది కాని సర్దుకుపోవటంకాదు!" వాడన్న ఆ ముక్క నేను ఎప్పటికీ మరవలేను.

నేను హోటల్లో భోజనం మానేసి ఇంట్లోనే వంట పెట్టించాను. భారతి అమాయకురాలే గాని అసమర్థురాలు కాదు. వంట దివ్యంగా చేస్తుంది.

పదిహేను రోజులు గడిచింది. ప్రసాదునూ భారతినీ చూస్తే నాకు చాలా జాలి కలిగేది. నా ప్రేమకు కలిగినఅపాయమే వాడి ప్రేమకూ కలిగేటంత పని అయింది. ఈ కొత్త సీత నన్నూ నా మొదటి సీతనూ వేరుపరచ గలిగింది. కాని ప్రసాదునూ భారతినీ వేరుచెయ్య లేక పోయింది. ప్రసాదే నాకంటె ఎంతో అదృష్టవంతుడు. వాడికీ వాడి భార్యకూ నేను చెయ్యదగిన శాశ్వతమైన ఉపకారం ఏమైనా ఉందా అని చాలా దీర్ఘంగా ఆలోచించాను. చివరకు ఒక ఉపాయం తట్టింది: నేను సీతతో సంధి చేసుకుని ఆమెకు బానిసగా ఉండటానికి అంగీకరిస్తే సరి! ఎవరన్నా తనకింద తొత్తుగా ఉంటే తప్ప ఆమనిషికి తృప్తి కలిగేటట్టు లేదు. నేనట్లా ఉండటానికి ఒప్పుకుంటే ప్రసాదుకూ సీతకూ సఖ్యతకలుస్తుంది. సగంలో ఆగిపోయిన వాడి చదువు పూర్తిఅవుతుంది. ఆతరవాత వాడుకూడా ఎక్కడన్నా నాలుగురాళ్ళు తెచ్చుకుని భార్యతో స్వేచ్ఛగా ఉంటాడు. నేను మనసారా ప్రేమించిన సీతకోసం భారతికి ఈమాత్రం ఉపకారం చెయ్యటానికి తీర్మానించాను.

ఈ ఆలోచనకలిగిన నాడే నేను మా అత్తవారూరు బయలుదేరాను. దారిలో నేను వెయ్యబోతున్న పశ్చాత్తప్తుడి వేషం చక్కగా రిహార్సు చేసుకున్నాను. కష్టమంతా మొదట్లోనే ఉంది. నన్ను చూడగానే సీత పుటిక్కిన ఏదో పిడుగంటిమాట అంటుంది. అప్పుడు, నేను చలించకుండా ఉంటే మిగిలిన నాటకం సులభంగా ఆడవచ్చును. ఆ తరవాతకూడా కొంతకష్టం లేకపోలేదు. నేను నిజంగానే పశ్చాత్తాపపడుతున్నాను, నాది దొంగెత్తు కాదు, అని సీతను నమ్మించాలి. అంత నటనాకౌశలం నాలో ఉందా? ఇటువంటి విద్యలు జీవితంలో అవసరపడతవని నేను కలలోకూడా అనుకుని ఉండలేదు. నిజానికి నాగరిక ప్రపంచం రోజూ చేస్తున్నది నటనకాదా—ఆ చిరునవ్వులూ, ఆ నమస్కారాలూ, ఆ వినయమూ, ఆ మర్యాదా!......

నేను వెళ్ళేటప్పటికి నా అదృష్టము బాగుండి సీత ఒంటరిగానే ఉంది. ఒక్క చూపులోనే గ్రహించాను సీత కొద్దిగా పాలిపోయి కొద్దిగా చిక్కి ఉందని. నన్ను చూడగానే ఆవిడ లేచి నిలబడి నా వంక దిగ్భ్రమచెందిన దానల్లే చూడసాగింది. నేను గట్టిగా ధైర్యం చిక్కబట్టి పాఠం వప్పగించసాగాను.

"సీతా! నేను నీ విషయంలో ఎంత దుర్మార్గంగా ప్రవర్తించానో కనుక్కోటానికి ఇంతకాలం పట్టింది. నిన్ను—నువు నన్ను క్షమించి—" ఆ వెధవముక్క దగ్గర నాకు నోరు కట్టుపడ్డది. అదృష్టవశాత్తూ నేను నా వాక్యం పూర్తి చెయ్యవలిసిన అవసరం తప్పింది. సీత నమ్మశక్యంగాని పనిచేసింది.—నా మాటలు పూర్తికాకముసుపే మొహానికి చీర చెంగు అడ్డం పెట్టుకుని వెక్కివెక్కి ఏడవసాగింది.

ఒక్క క్షణకాలం నేను నిశ్చేష్టుణ్ణి అయిపోయి సీత వంక చూశాను. మరుక్షణం నా అనుమానాలన్నీ రహితమయినై. ఏం జరిగిందో, ఎట్లా జరిగిందో నా కెందుకు? ఈ ఏడిచే సీత మూడు మూర్తులా నా మొదటి సీత మాదిరిగా ఉంది. నేను చప్పున సీత దగ్గిరికి వెళ్ళి ఆమెను నా చేతుల్లోకి తీసుకుని కన్నీటితో తడసిన ఆమె చెక్కిళ్లు ముద్దు పెట్టుకున్నాను. ఆ తరవాత సీత నిమిషంలో నా అనుమానాలన్నీ తీర్చింది.

1380

"మీరు ఉద్యోగం కోసం తహతహ లాడటంచూసి, మీకు నామీద మొదట్లో ఉండిన ఆపేక్ష పోయిందనీ, అందుకనే నా సొమ్ము ముట్టుకోటం మీకంత కష్టంగా ఉందనీ అనుకున్నాను. ఉద్యోగం రాగానే మీరు నేననుకున్నంతా చేశారు. ఆ వెధవ నౌకరీమీదపడి మీరు నాకు రోజల్లా కనపడకుండా ఉండటమే కాక రాత్రివేళ కూడా నా సంగతి విచారించటం మానేశారు. నాకు మీమీద చాలా కోపం వచ్చేది, చెప్పొద్దూ! చివరకు ఒకనాడు అన్నీ పాడుగుడ్డలు తెచ్చి నాచేతికిచ్చారు. (అవన్నీ పాడు గుడ్డలు అయి ఉండవచ్చునని నాకు ఇంతకాలమయిన తరవాత సీత చెప్పేదాకా తట్టనైనాలేదు. మొదట్లోనే అన్నదనుకోండి. ఆ అనటానికి ఆరుసంవత్సరాల అవతల అనటానికీ చాలా భేదం ఉంది!) నేనామాట అన్నానని మీకు కోపంవచ్చి మీరు నాకు తెచ్చిన చీరలు ఇచ్చేశారు. అప్పటినించీ మీరు మారిపోయినారు (ఇది అన్యాయం. నేను సీతను గురించి అనుకున్నమాటే, నన్నుగురించి సీత అనుకుని ఉండటం!) అదివరకు మీ దగ్గిర ఎంత చనువు తీసుకున్నా మీకు ఇష్టమయ్యేది. మీకు ప్రతిదానికీ నామీద కోపం రావటం మొదలుపెట్టింది. జరిగిపోయిన రోజులు తలుచుకుని రోజూ ఏడిచేదాన్ని. ఆఖరికి మిమ్మల్ని చూస్తే భయమూ, అసహ్యమూ కలిగింది. నాకు ఇష్టమైన మొగుణ్ణి చంపేసి ఆస్థానం మీరు పుచ్చుకున్నా రనుకునేదాన్ని.

"నాది ఎంత పాపిష్టిజన్మో, నామనసులో ఒకటుంటే పైకి ఇంకొకటి వచ్చేది. నానోట వెంబడి ఏది వచ్చినా మీకు తప్పుగానే కనపడేది. ఆఖరుకు ఆయింటో ఉండలేక వచ్చేశాను.

"కాని నేను మీవిషయంలో ఎంత ఘోరంగా ప్రవర్తించానో నాకు తెలిసిరాలేదు, మా ప్రసాదు ఇంటోనించి లేచిపొయ్యే వరకూ!"

నా అనుమానాలన్నీ తీరినై కాని ఇంకా ఒకటి మిగిలి ఉంది.

"అదంతా సరే కాని, పాపం, మీ మరదలిని అంత ఒత్తిడి పెట్టావుట—దేనికీ?" అన్నాను.

"నా కేదో భూతం ఆవేశించింది. వాళ్ళిద్దర్నీ చూసినప్పుడల్లా మన కాపరం మొదటి రోజులు జ్ఞాపకం వచ్చేవి. నా మనస్సు భగభగ మండి పొయ్యేది. వాళ్లు ఆ రీతిగా ఉండాలంటే నేను చూడకుండా ఉండ రాదా? నాకెందుకీ శిక్ష? అనిపించేది! పాపం! వాడికేమర్థమవు తుంది నా బాధ!...వాడితో కూడా అంతే—ఒకటి మనసులో ఉంటే ఇంకోటి అనేదాన్ని. నాకు ఎటువంటి శిక్ష విధించాలో అటువంటి శిక్ష విధించాడు! మొదట మీకు దూరం కావటమూ—తరవాత వాడికీ! తీరా వాడు వెళ్ళిపోతున్నాడని తెలిసిన తరవాత నా ప్రాణం దిమ్మర పోయింది. బుద్ధితక్కువై ఆ మాట అన్నాను. నన్ను క్షమించమని అందామనుకున్నాను కాని నా నోట మాటరాలేదు. వాడు వెళ్ళిపోయి నప్పటినించీ నాకు నిద్రాహారాలు సరిగా లేవు. ఇప్పుడు మాట్లాడి నందుకు నోరెండి పోతున్నది.

"నేను మీతోనూ వాడితోనూ అని వుండాలిసిన మాటలు మీరు నాతో అనేప్పటికి నాగుండె పగిలిపోయింది...ఏమైతే ఏం మీరు మళ్ళీ నాకు కనపడ్డారు!..."

ఇంతకూ నేను చెప్పవచ్చిందేమంటే—ఇంతలో ఉంది!